This question paper contains 4 printed pages]

*Your Roll No.................*

251

**B.A. (PROGRAMME)/I** **J**

TELUGU (A)—Paper I

(Admission of 2004 and onwards)

*Time : 3 Hours* *Maximum Marks : 75*

*(Write your Roll No. on the top immediately on receipt of this question paper.)*

1. తెలుగుభాష తీయదనానికి కారణాలను వివరించండి. 18

**లేదా**

తెలుగుదనం తీరుతెన్నుల స్వరూపనిరూపణ చేయండి.

2. తెలుగువారి హాస్యప్రియత్వాన్ని నిరూపించే వాఙ్మయాన్ని పరిశీలించండి. 17

3. మీ ప్రాంతాలలో ఎక్కువయిన నేరాల అదుపుకై రక్షణ చర్యలను కోరుతూ మీ నియోజకవర్గ శాసన సభ్యునికి లేఖ వ్రాయండి. 15

**లేదా**

చలనచిత్రాలలో క్షీణిస్తున్న నైతికవిలువల చిత్రణను గురించి పత్రికా సంపాదకునికి ఒక లేఖను వ్రాయండి.

P.T.O.

4. ఈ క్రింది జాతీయాలు లేదా సామెతలలో **రెండింటిని** వివరించండి: $2 \times 2\frac{1}{2} = 5$

(i) అడుగులకు మడుగులొత్తు

(ii) ఎల్లమ్మ లెక్క ఏకలెక్క

(iii) ఉంగరాల చేతి మొట్టికాయ

(iv) అన్నీ అంగట్లో ఉన్నా అల్లుని నోట్లో శని

5. **రెండు** పారిభాషిక పదాలను విశదీకరించండి: $2 \times 2\frac{1}{2} = 5$

(i) ఇతిహాసము

(ii) నాయిక

(iii) నాటకము

(iv) ప్రబంధము

6. ఈ క్రింది ప్రసంగాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి: 15

'మతము' శబ్దం 'మన్' (మననము చేయు) అనే ధాతువు నుండి పుట్టింది. మతం అనే పదానికి సమ్మతమైనది అనే అర్థాన్ని విజ్ఞానసర్వస్వం చెప్తున్నది. ఇష్టమైనదానిని తెలుసుకోవడమే మతం అని నిఘంటువు లంటాయి. అభిప్రాయం అనే అర్థంలో కూడ 'మతం' వ్యవహరింపబడుతున్నది.

అతీంద్రియ విషయాలు, మానవశ్రేయస్సు, కర్తవ్యం - వీటిని గూర్చిన ప్రతీతి, విశ్వాసం మతము అనే పేరుతో రూఢికెక్కాయి. కొన్ని భారతీయభాషలలో సంప్రదాయాన్ని మతం అనే అర్థంలో వాడుతున్నారు. ఇది ఒకవిధంగా ధర్మానికి పర్యాయపదం. పారంపర్యంగా సంక్రమించే విద్యాస్థానం, శ్రద్ధ సంప్రదాయ మనబడతాయి. ధరించేది కాబట్టి ధర్మం. లోకాన్ని, సంఘాన్ని ధరించేది ధర్మం, మతం, సంప్రదాయం, ధర్మం అనే మూడూ Religion అనే ఆంగ్లపదానికి సమానార్థకాలని కొందరంటారు. మానవుని ఐహికబంధాల నుంచి విముక్తిని కోరే మార్గం మతం. గానుగెద్దు వలె నక్తందినాల నిత్యకృత్యాలను, వృత్తికర్మలను ఆచరిస్తూ స్వధర్మాన్ని, గమ్యాన్ని, స్వస్థితిని ఎరుగక నిశ్చితాధర్మాలు లేక విలువలను కోల్పోయి పొట్టకోసం బ్రతకటమన్నది ఈనాటి జీవనవిధానం. ఈ తాకికత నుంచి మోక్షాన్ని పొందే దర్శనమే మతం.. ఇది జ్ఞానం చేతనే ప్రాప్తిస్తుంది. ప్రాకృత జీవితం నుంచి దివ్యజీవితాన్ని పొందటమే ప్రశస్తమైన మోక్షధర్మం. అందుకు విధినిషేధా లుంటాయి. మతవిశ్వాసం కర్మకాండ లన్నింటికీ

P.T.O.

మూలకందం. స్వమతాభినివేశం అన్యమతాల నిరసనకు దారితీయకూడదు. మతకలహాలు రాజకీయ కలహాలకంటె హానికరమై, విద్వేషాలకు కారణమై జాతి సుఖజీవనాన్ని భగ్నం చేస్తాయి.

**ప్రశ్నలు**

1. మతము యొక్క పరమార్థం ఏమిటి?
2. మతవిద్వేషాలకు కారణాలను వివరించండి.
3. ఈనాటి జీవనవిధానం లోని లోపాలేమిటి?
4. ఈ క్రింది పదాలలో **మూడింటికి** అర్థాలు వ్రాయండి:
   (i) కర్తవ్యం
   (ii) తార్కికత
   (iii) నిరసన
   (iv) పారంపర్యం
   (v) శ్రేయస్సు
5. ఈ ప్రసంగానికి ఒక చక్కటి శీర్షికను నిర్ణయించండి.